# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 20 సెప్టెంబరు , 2026 | పేజీలు : 6




వివరాలు మెయిన్‌లో

వారం రోజుల్లో సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి నల్లగొండ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య



# జాబ్‌మేళా విజయవంతం

5350 మందికి ఉద్యోగావకాశాలు

ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన మంత్రులు శ్రీధర్‌బాబు, కొమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్

350 కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతికి అభినందనలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, జిల్లా ఇన్‌ఛార్జి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రోడ్డు భవనాలశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం సాయంత్రం 5 గంటలకు హాజరయ్యారు. దేశంలోనే అరుదైన రీతిలో 350 ప్రముఖ కంపెనీలతో భారీస్థాయిలో జాబ్ మేళా నిర్వహించి 5350 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని మంత్రులు పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రులు శ్రీధర్‌బాబు, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఇంత భారీ జాబ్‌మేళాను నిర్వహించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని అభినందించారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలు, రైతాంగం, నిరుద్యోగ యువతి సంక్షేమం కోసం ఉత్తమ్ పద్మావతి దంపతులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ప్రజల అభివృద్ధి, రైతుల సంక్షేమానికి వారు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. భారీ సంఖ్యలో కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకవచ్చి వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం దారా జాబ్‌మేళా విజయవంతమైందని తెలిపారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ నైపుణ్యాలను మరింత పెంపోందించుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని మంత్రులు ఆకాంక్షించారు.






## పల్లా నర్సింహారెడ్డిని పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో శనివారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి కుమారుడు అమరజీవి కామ్రేడ్ సుధీర్‌రెడ్డి చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి పెద్దా చిన్నా తేడా లేకుండా అందరితో కలిసిమెలసి ఉండేవాడని, ఉద్యోగం చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చేదోడుగా ఉండేవాడని అన్నారు. సుధీర్‌రెడ్డి మరణం నర్సింహారెడ్డి కుటుంబానికి, పార్టీకి అపార నష్టమని అన్నారు. నర్సింహారెడ్డి దంపతులు ధైర్యం కోల్పోకుండా గుండె నిబ్బరంతో ఉండాలని సూచించారు. చేతికి ఎదిగిన కొడుకు తల్లిదండ్రుల కండ్ల ముందే మరణిస్తే ఆ బాదను తట్టుకోవడం చాలా కష్టం అని అన్నారు. పల్లా నర్సింహారెడ్డి జీవితాంతం పేద ప్రజల కోసం, పార్టీ కోసం నిరంతరం పోరాడుతున్నాడని వారి పోరాటాలు మునుముందు కూడా అలాగే కొనసాగాలని వారి కుటుంబానికి రాష్ట్ర సిపిఐ పార్టీ తోడుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పల్లా నర్సింహారెడ్డి సులోచన దంపతులతో పాటు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరమణ, పల్లా రంగారెడ్డి, కిరణ్, యాదయ్య, గోవర్ధన్, భూపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, ధర్మ, మాధవరెడ్డి, రవీందర్ శర్మ, వెంకటయ్య, నరసింహా, కృష్ణయ్య, అంజయ్య, దశరథ పాల్గొన్నారు.



## 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

**ప్రజాపక్షం/చివ్వెంల :** వ్యవసాయానికి ప్రభుత్వం 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తిరుమలగిరి సబ్‌స్టేషన్ ఎదుట గుంజలూరు గ్రామ రైతులు నిరసన తెలిపి మాట్లాడారు. కొన్ని మండలాల్లో 12 గంటలు, మరికొన్ని మండలాల్లో 10 గంటల విద్యుత్ సరఫరా చేస్తోందని అదేవిధంగా తమకు కూడా 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కోతల కారణంగా వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బొల్లికొండ గోపి, ఎక్కటి ఉపేందర్, ఐతరాజు మోహన్, పెద్ది బాలకృష్ణ, మల్లికార్జున్, ఎక్కటి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## సువార్తమ్మ గొప్ప దైవజనురాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** పాస్టర్ గుద్దేటి పాపమ్మ (సువార్తమ్మ) (101) గొప్ప దైవజనురాలుని కోల్పోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు నందు క్రీస్తు ప్రేమ పరిశుద్ధ సహవాస సంఘం వ్యవస్థాపకురాలు పాస్టర్ సువార్తమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గత 35 సంవత్సరాల నుండి ప్రభువైన యేసుక్రీస్తు సేవ చేస్తూ అనేక మందిని ప్రభువు వైపు నడిపించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ జాటోత్ డేవిడ్ రాజు, పాస్టర్లు డాక్టర్ జలగం జేమ్స్, గుంటూరు శాంతాయ్య, ఏర్పుల క్రిస్టోఫర్, గుగులోత్ బాలాజీ నాయక్, పంది మార్కు, వరికుప్పల మత్తయి తదితరులు నివాళులర్పించారు.

## బంద్ ద్వారా ప్రజల ఐకమత్యాన్ని తెలిపారు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణ ప్రజలు శుక్రవారం జరిగిన బంద్‌కు పూర్తిగా సహకరించి ప్రజలు తమ ఐకమత్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపారని బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు అన్నారు. శనివారం సుధా బ్యాంక్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎండలను కూడా లెక్క చేయకుండా పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు బంద్‌లో పాల్గొనడం అభినందనీయమన్నారు. వర్తక, వ్యాపార వర్గాలకు, హోటల్స్ యజమానులకు, మెకానిక్‌లు, పాఠశాల, కళాశాలల యజమానులు, బ్యాంక్‌లు, కార్పోరేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్ కూడా మూసివేయడం జరిగిందన్నారు. వివిధ పార్టీల నాయకులు పెద్దిరెడ్డి రాజా, పెద్దిరెడ్డి గణేష్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బూర వెంకటేశ్వర్లు, మల్లు నాగార్జున్ రెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, మందాడి డేవిడ్, శివకుమార్ పాల్గొన్నారు.



## 27న జడ్‌పిఎంపిహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థుల సదస్సు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జడ్‌పిఎంపి హైస్కూల్ పూర్వ విద్యార్థుల 8వ వార్షికోత్సవ సదస్సును ఈనెల 27న నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్‌పిఎంపి హైస్కూల్‌లో విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను గుర్తించి ప్రతిభా పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన పలువురిని సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్‌పి నరసింహ ముఖ్య అతిధిగా, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి విశిష్ట అతిధిగా హాజరు కానున్నట్లు తెలిపారు. జడ్‌పిఎంపి హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషకరమన్నారు. పూర్వ విద్యార్థులందరూ సదస్సును ఆదరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి తాటి చంద్రశేఖర్, కన్వీనర్ డాక్టర్ వేణుధర్, విద్యాసాగర్, డాక్టర్ పటేల్ నరసింహా రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చిలువేరు రఘురాం, రాఘవాచారి, మహేందర్ రెడ్డి, ముత్తంగి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీసాయిగ్లోబల్ యాజమాన్యం మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాదిఅన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డులోని శ్రీసాయి గ్లోబల్ మల్టీబ్రాండ్ సర్వీసెస్‌లో నిర్వాహకులు దారపునేని శ్రీనివాస రావు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆమె అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల్లో అన్నదానాన్ని మహాదానంగా భావిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరు భక్తిమార్గాన్ని ఎంచుకోవడంతో మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రాపర్తి భవానిశ్రీనివాస్, సర్పంచ్ లావుడ్యా శ్రీలత బాలాజీ నాయక్, మాజీ వైస్ ఎంపిపి రామసాని శ్రీనివాస నాయుడు, వల్లెం శేఖర్, కృష్ణారావు, శ్రీనివాస రెడ్డి, రేపాల శ్రీనివాస్, గొట్టిపర్తి శ్రీకాంత్, దారపునేని వెంకటేశ్వర్లు, రాజేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏఐకెఎంఎస్ 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య కోరారు. శనివారం మండలంలోని రామచంద్రాపురం, రత్నాపురం గ్రామాల్లో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం భారత వ్యవసాయక రంగాన్ని దివాలా తీపించి మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి బహుళ జాతీ కంపెనీలకు అంబానీ, ఆదానీలకు కట్టబెడుతుందన్నారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని యూరియా యాప్‌ను రద్దు చేయాలని, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ప్రజా పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, పోలబోయిన కిరణ్, దాసరి శ్రీను, పుల్లూరి సింహాద్రి పాల్గొన్నారు.

## వరి సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రస్తుత వాతావరణ మార్పుల నేపథ్యంలో వరి పైరును ఆశించే వివిధ రకాల పురుగుల నివారణకు రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి మేకల రుషేంద్రమణి కోరారు. శనివారం మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలోని వరి పొలాలను వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంట దిగుబడి తగ్గకుండా చూసుకోవడానికి ఆకుముడత, సుడుపురుగు, దోమపోటు వంటి చీడపీడల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. రైతులు తమ పొలాలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఆకులు ముడుచుకోవడం, తెల్లటి గీతలు పడటం వంటి ఉనికి కనిపించిన వెంటనే తగిన నివారణ మార్గాలు చేపట్టాలని సూచించారు.సస్యరక్షణలో భాగంగా ముందుగా కాంతి బుట్టలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఆకుముడత, లద్దెపురుగు నియంత్రణకు ఎకరాకు 4 నుండి 5 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలని తెలిపారు. క్రిమిసంహారక రసాయన మందులను విచక్షణారహితంగా వాడకుండా ఆర్థిక నష్ట స్థాయి దాటినప్పుడు మాత్రమే వ్యవసాయ అధికారుల సలహాల మేరకు పరిమితంగా పిచికారీ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శీతోష్ణస్థితికి అనుగుణంగా తగిన నివారణ చర్యలు పాటిస్తే పంట నష్టాన్ని అరికట్టవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓ నాగయ్య, గ్రామ రైతులు కృష్ణారెడ్డి, పుల్లయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక కర్షకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులు పాఠశాల స్థాయిలో చదువుతో పాటు క్రీడారంగంలో కూడా విశేషంగా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు పతకాలు, బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పోషకాహార లోపానికి గురికాకుండా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నునావత్ జేతూ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని దుబ్బతండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాట్లాడారు. పోషణ మాసం ప్రాముఖ్యతను వివరిస్తూ అంగన్‌వాడీ కేంద్రంలో వివిధ రకాల పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం కేంద్రంలోని చిన్నారులకు సర్పంచ్ చేతుల మీదుగా నూతన దుస్తులను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ ప్రాంగణంలో మొక్కలు నాటి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత, ఉపసర్పంచ్ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి రజిని, అంగన్‌వాడీ టీచర్ బుజ్జమ్మ, భద్రారెడ్డి, ఆంస్లీ పాల్గొన్నారు.

## ర్యాంకుతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ర్యాంకుతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికీ పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసిన జేఏసీ ప్రతినిధి బృందం బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేసే విషయంలో విధిస్తున్న 10 వేల లోపు ర్యాంకు నిబంధనను తక్షణమే ఎత్తివేయాలని కోరారు. ర్యాంకు ఆధారంగా పరిమితులు విధించడం వల్ల వేలాది మంది నిరుపేద బీసీ విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదకర పరిస్థితి దాపురించిందన్నారు.గత 4 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యలో సమాన అవకాశాలు దక్కాలంటే 10 వేల ర్యాంకు నిబంధనను పూర్తిగా తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జు కృష్ణ, పర్ష హనుమాన్లు, బండి గారి రాజు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





## కార్మికులందరికి సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కార్మికులందరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్‌కె యాకుబ్ అన్నారు. శనివారం ఆటో కార్మికుల జనరల్ బాడి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణ రంగ కార్మికులకు ఇచ్చిన హామీలు చేయలేదని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనేజ్ పోస్టులు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు ఇస్తామని మోటార్ రవాణ కార్మికులకు సంక్షేమబోర్డు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్లకు జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ముస్తాఫా చారి, కాసుల భద్రచలం, రవి, హుస్సేన్, పోలిశెట్టి సైదులు, పాండునాయక్, రామ్ సైదులు పాల్గొన్నారు.

## దానం నాగేందర్ అనర్హత వేటు ప్రభుత్వానికి చెంపపెట్టు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** దానం నాగేందర్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యంలో ఒక మంచి పరిణామం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఫలించిందని, పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలకు ఇదే గతి పడుతుందని వ్యాఖ్యానించారు. ఖాళీ అయిన స్థానానికి ప్రజాక్షేత్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెబుతారని, గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అరిబండి సురేష్‌బాబు, దొండపాటి అప్పిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, చెన్నబోయిన సైదులు, చందమళ్ల జయబాబు, ఎల్లబోయిన లింగయ్య, యశోధ రాములు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి పున్నా నాగిని అన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మాజ్యోతిరావు పూలే బిసి బాలుర గురుకుల వసతిగృహంలో సీజనల్, మానసిక వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఒత్తిడి నుంచి ఎలా నివారించుకోవాలో తెలియజేస్తూ ఎవరికైనా ఇబ్బంది ఉంటే సమాచారం అందించాలన్నారు. దోమలు కుట్టకుండా మెస్ జాలీలు కిటికిలకు ఏర్పాటు చేసుకోవాలని, సాయంత్రం వేళలో తలుపులు మూసి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జివిఎం నర్సయ్య, ఆశా విజయరాణి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం గురుపుజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమీషనర్, పోలీస్ అథారిటి కంప్లైంట్ సభ్యులు ఒర్రె వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి వ్యక్తికి మొదటి గురువు తల్లిదండ్రులని తర్వాతనే విద్య నేర్పిన గురువులని వారి గౌరవించినప్పుడే సమాజంలో వ్యక్తుల గౌరవం ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తికి జీవితంలో చెరగని ఆస్తి చదువు అని అన్నారు. గుండాల పాఠశాలలో చదివి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయికి చెరుకున్నాని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల కోసమే కృషి చేశానని, గతంలో చదువుకున్న పాఠశాల తోటి విద్యార్థులు గురువులను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలోఉపాధ్యాయులకు మెమోంటోలు, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, ఎంఈవో సోమిరెడ్డి,సర్పంచ్ ఐలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ, షర్ఫోద్దిన్, ఉప సర్పంచ్ సాయిప్రసాద్, నాగిరెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేష్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి దివీస్ సహకారం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి దివిస్ లేబరేటరీస్ అందిస్తున్న సహాయం అభినందనీయమని సంస్థాన్ నారాయణపురం మండలం వాయిల్లపల్లి సర్పంచి అయితరాజు సరళ తెలిపారు. ఆ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో దివీస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి సరళ మాట్లాడుతూ, దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ఉత్తమ విద్యతోనే విద్యార్థుల జీవితం బాగుపడుతుందని తెలిపారు. డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్ ల ఆధ్వర్యంలో 144 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఔషధాలు బలవర్ధక టానికులు సర్పంచి చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులకు రూ ఒక లక్ష 16 వేల 334 విలువైన 3033 నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, దివిస్ ప్రతినిధి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'డిజిటల్ క్రాప్ సర్వే'తో వ్యవసాయ రంగంలో మరింత పారదర్శకత రానుందని, ఈ సర్వేకు రైతులంతా సహకరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) దూడల మౌనిక పిలుపునిచ్చారు. మోటకొండూరు క్లస్టర్ పరిధిలోజరుగుతున్న సర్వేను శనివారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఈఓ మౌనిక మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. రైతుల పొలాల వద్దకే నేరుగా వచ్చి,డిజిటల్ విధానంలో సాగు వివరాలను నమోదు చేస్తున్నామని, ఏ సర్వే నంబర్లో, ఎంత విస్తీర్ణంలో, ఏ పంట వేశారనే పూర్తి వివరాలను పారదర్శకంగా యాప్లో పొందుపరుస్తున్నాం' అని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ ఎగ్గిడి రాజు తదితరులు పాల్గొని క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలించి పంటల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేశారు.

## నేడు మోటకొండూర్‌కు హరీష్ రావు రాక

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మాజీ మంత్రి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు నేడు మోటకొండూరులో జరిగే బిఆర్ఎస్ మండల సర్వసభ్య సమావేశానికి వస్తున్నట్లు మోటకొండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఒక ప్రకటన తెలిపారు. సమావేశానికి స్థల పరిశీలన చేసినట్లు,మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్య కర్తలు సుమారు 1000 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరిక లు జరుగుతున్నట్లు, మండలంలోని అన్ని గ్రామాల గ్రా మ బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి, మండల నాయకులు, గ్రామ సర్పంచ్, ఉప్ప సర్పంచ్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మండలంలోని అన్ని గ్రామాల యువజన విభాగం కార్యకర్తలు హాజరు కావా లని యాదయ్య కోరారు.



## పోషణమాసం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో అంగన్వాడీ బడిలో శనివారం పోషణమాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి మరియు ఐసిడిఎస్ సూపర్ వైజర్ మదురమ్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలు, గర్భిణిస్త్రీలు, పిల్లలు పోషకాలు ఉన్న అహారం తీసుకోవాలని, అంగన్వాడీలో ఇచ్చే పోషకాలు ఉన్న అహారము తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, అంగన్వాడీ టిచర్ ,ఆయా ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా స్థాయి కబడ్డీకి రాగూర్ బాలికలు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని రాగూర్ పాఠశాలకు చెందిన ఇరువురు బాలికలు అండర్14 కబడ్డీ క్రీడలో చక్కని ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో పాఠశాలకు చెందిన 8వ తరగతి బాలికలు పి ఐశ్వర్య, సిహెచ్ అక్షరలు చిట్యాల మండలం నుండి పాల్గొన్నారు. కాగా మండలం నుండి ఈ ఇరువురు మాత్రమే జిల్లా స్థాయికి ఎంపిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా బాలికలకు పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్ మెమోంటోను అందజేశారు. జిల్లా స్థాయి పోటీలలో కూడా ఇదే స్ఫూర్తితో ఆడి విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పిఈటి ఎన్ లింగస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

## వినాయక మండపాల వద్ద పోషణ మాస విశిష్టతపై అవగాహన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వినాయక చవితి మండపాలను వేదికగా చేసుకుని పౌష్టికాహార విశిష్టతపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రాలు 1, 2, 3, 4 పరిధిలో సిడిపిఓ పి.వేణుగోపాల్‌రావు ఆదేశాల మేరకు శనివారం పోషణ మాస ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల వద్దకు వచ్చిన గర్భిణులు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్లు బొందు పార్వతి, రజిత, లలితమ్మ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సిహెచ్. రామాంజమ్మ, ఆయామ్మలు జి.లక్ష్మి, లక్ష్మి, ఆసియా బేగం, స్థానిక మహిళలు, చిన్న పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కోట బక్కయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

**ప్రజాపక్షం/మునగాల:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ కోట బక్కయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కోట గోపి తండ్రి కోట బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం జరిగిన దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి బక్కయ్య అని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అమరవీరుల పోరాట స్ఫూర్తితో తన కుమారుడిని పేద ప్రజలకు అంకితమిచ్చిన గొప్ప మానవతావాది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, నాయకులు కోట రమేష్, స్కైలాబ్, బుర్రి శ్రీరాములు, సర్పంచ్ కుంచం ఇందిర నర్సయ్య, ముల్కలపల్లి రాములు, మేదరమెట్ల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.





## ఎల్‌ఒసి అందజేత

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలం గుజ్జ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్రసైదులు నిమ్స్ హాస్పటల్ హైదరాబాద్ నందు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం దృష్టికి రాగా వెంటనే చర్య తీసుకుని మెరుగైన వైద్యం కొరకు ఐదు లక్షల రూపాయల ఎల్‌ఓసిని ప్రభుత్వం నుండి మంజూరు చేయించి అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు.

## వినాయకుడికి పూజలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల పరిధిలోని సాద్ తండా గ్రామంలో వినాయక చవితి పండుగ వేడుకలను పురస్కరించుకుని వినాయకుని బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** విద్యుత్ ఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ గోపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిల్లేపల్లి గ్రామానికి చెందిన బొలిగొర్ల సైదులు(45) గ్రామ శివారులో ఉన్న తన వ్యవసాయ పొలంలో ఉన్న బోరుమోటార్‌కు కరెంటు రావడం లేదని, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి దానిని ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని కుమార్తె స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## మెగా జాబ్ మేళాకు తరలి వెళ్లిన యువతి యువకులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** కోదాడలో జరిగే మెగా జాబ్ మేళా పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి కోదాడకు తరలిరావాలని యువతీ యువకులు కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకు శనివారం రామన్నపేట మండల వివిధ గ్రామాల నుండి జాబ్ మేళాకు నిరుద్యోగ యువకులకు గొప్ప అవకాశం అని బస్సు ప్రారంభించుతూ రామన్నపేట తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కోట ఉమారాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్,మొహమ్మద్ నాసర్,జెల్ల వెంకటేశం,గొరికె శేఖర్,కేశవ దాస్,వెంకటేశం,మొహమ్మద్ మన్సూర్,జిపిఓ కొమ్ము నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/త్రిపురారం:** గ్రామాలు,తండాలను అభివృద్ధి చేసుకోవడానికి అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీడీవో విజయ కుమారి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ నివేదికలు సమర్పించారు.ప్రభుత్వ లక్ష్యం మేరకు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని, అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటాయని,తాగునీటి ఎద్దడి రాకుండా అప్రమత్తంగా ఉండాలని, రైతులు మెట్ట పంటలు, కూరగాయలు సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచించారు.మండల కేంద్రంలో బాబూసాహెబ్ పేట రోడ్డు నుంచి శివాలయం వరకు ఎన్‌హెచ్




167పై ఉన్న హైమాక్స్ లైట్లు మూడు నెలలుగా వెలగడం లేదని,పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ సభ దృష్టికి తెచ్చారు. సమావేశంలో ప్రత్యేక అధికారి లీల, తహసీల్దార్ ప్రమీల,ఎంఈఓ రవి నాయక్,ఎంపీవో శివ, వైద్యాధికారి వనిత,వ్యవసాయ అధికారి పార్వతి, పశువైద్యాధికారి నాగేందర్,శశికళ, గాంధీ, వీఆర్‌ఓఈ సతీష్,ఆర్అండ్‌బీ ఏఈ సాయి రెడ్డి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మల్లేశ్వరి,వెంకటమ్మ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**ప్రజాపక్షం/మునుగోడు:** గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని,చదువుతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత సూచించారు. నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ బాలుర,బాలికల క్రీడా పోటీలు గత రెండు రోజులుగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు.శనివారం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా జరిగిన క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసిన ముచ్చపోతుల శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం, స్థానిక సర్పంచ్ పాలకూరి రమాదేవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామం పరిశుభ్రతలో, చెత్త విభజన మరియు సేకరణలో, ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తులలో, మొక్కల పెంపకం మరియు నిర్వహణలో, నీటి సరఫరా, మొదలగు మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తూ ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటుందని కొనియాడారు. గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ మండల స్థాయిలోని ప్రత్యేకంగా మా యొక్క గ్రామంలో ఈ యొక్క గ్రామసభ ఏర్పాటు కు అవకాశం ఇచ్చిన అధికార యంత్రాం



గానికి, విచ్చేసిన వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, టిఎ లకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, విబిజిరామ్‌జి అధికారులు, ఇసి, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## మహ్మదాపురంను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**ప్రజాపక్షం/నాంపల్లి :** మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సర్పంచ్ బొమ్ము సంతోషా చంద్రశేఖర్ అన్నారు.శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల ఎపిఒ గుంటుక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వికసిత్ గ్రామ పంచాయతీ తుది గ్రామసభ నిర్వహించారు.ఈ సభకు సర్పంచ్ అధ్యక్షత వహించగా పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి ప్రణాళికను ఆవిష్కరించి ఆమోదం తెలిపారు.ప్రతి వీధిలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ప్రతి ఇంటికీ రక్షిత మంచి నీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణ,ఎల్ఈడీ వీధి దీపాలు,హరితహారంలో భాగంగా మొక్కల పెంపకం,యువత,మహిళలకు నైపుణ్య శిక్షణ, డిజిటల్ పంచాయతీ సేవల విస్తరణ వంటి పనులను ప్రణాళికలో చేర్చారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికకు గ్రామస్తులంతా ఏకగ్రీవంగా మద్దతు తెలపడం సంతోషంగా ఉందని,నిధులను సద్వినియోగం చేసుకుని గడువులోగా పనులు పూర్తి చేసి మహ్మదాపురంను మోడల్ గ్రామంగా నిలుపుతామన్నారు.గ్రామస్తులు తమ సమస్యలను ఏకరువు పెట్టగా వాటిని ప్రణాళికలో చేర్చి పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



## సిమెంట్ బెంచీల బహుకరణ

**ప్రజాపక్షం/యాదాద్రి:** రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో, కేపాల్ బోన్స్ సెట్టింగ్ సెంటర్ అధినేత డా. ఏంపల్ల బుచ్చి రెడ్డి సౌజన్యంతో భువనగిరి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రూ. 50,000 విలువైన 10 సిమెంట్ బెంచీలను శనివారం విరాళంగా అందజేశారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు అసిస్టెంట్ గవర్నర్ పకీర్ కొండల్ రెడ్డి, కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో వీటిని ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ డా. జయలక్ష్మి కి అందజేశారు. ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ, రోగులు మరియు వారి బంధువుల సౌకర్యార్థం బెంచీలను అందించిన రోటరీ క్లబ్బు, దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కొమ్మిడి రవీందర్ రెడ్డి, కోశాధికారి కొంతం పద్మారెడ్డి, సభ్యులు గూడూరు అశోక్ రెడ్డి, ఎస్పీ ఉపేందర్ రావు, ఆసుపత్రి వైద్యులు డా. చంద్రశేఖర్, డా. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ఎక్సైజ్ ఆఫీస్ సిఐ, ఎస్ఐలకు సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట సర్కిల్ కి ఎక్సైజ్ సి.ఐగా ఏడుకొండలు, ఎస్సైగా అరుణ్ కుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించినందున గీత పనివారల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు, గీత పనివారల మండల నాయకులు లగ్గోని యాదయ్య మాట్లాడుతూ కల్లుగీత సహకార సంఘం సొసైటీలకు ప్రభుత్వం తరపున వచ్చే ఎక్స్‌గ్రేషియోలను, ఫించను ఇతర సమస్యలను త్వరగా పరిష్కారం అయ్యేలా చేయాలని, బెల్ట్ షాపులను నివారించి,కల్తీ మద్యాన్ని,కల్తీ కల్లును అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సీ.ఐ,ఎస్.ఐ లను కోరారు. సన్మానం చేసిన వారిలో గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య,సినీయర్ నాయకులు గంగాపురం, యాదయ్య,సొసైటీ మెంబర్లు చెరుకు శివరాజ్,నోముల వెంకటేశం,భూపతి నరసింహ, చెరుకు సత్యనారాయణ, వీరమల్ల లక్ష్మీ నారాయణ, బండారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** స్వచ్ఛతలో భాగస్వామ్యం స్వచ్ఛ భారత్,వికసిత్ భారత్ అనే థీమ్‌తో స్వచ్ఛతా హి సేవ2026 కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా శనివారం ఎఫ్‌సిఐ నల్లగొండ డివిజనల్ కార్యాలయం,బీఎస్‌సి లో పారిశుద్ధ్య కార్మికులు,వారి కుటుంబ సభ్యుల కోసం నల్లగొండ రివర్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన సంస్థ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,వారి ఆరోగ్యం,సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడమే ఈ శిబిర ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కృష్ణమూర్తి,రత్న స్వప్న,ఏడుకొండలు,రాకేష్, ఉద్యోగులు బాబీ నాయక్,క్రాంతి,సతీష్‌రెడ్డి,రాఘవేంద్ర,జనార్ధన్ పాల్గొన్నారు.





## డప్పులు పంపిణీ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో శనివారం డప్పు కళాకారులకు మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మబ్బు మహేష్ డప్పులను అందజేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించిన మబ్బు మహేష్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈసందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు అవసరమైన డెస్క్ బెంచీలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గూడెపు కుమార్ మాట్లాడుతూ మబ్బు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మబ్బు మహష్ చైస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో నాగ రాజు, ఉప సర్పంచ్ సోమన్న, వార్డు సభ్యులు కిష్టయ్య, యాదయ్య, యాకస్వామి, రామచంద్రు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## తపస్ సభ్యత్వ నమోదు




**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని పలు పాఠశాలల్లో తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తపస్ టీపీయూఎస్ నాయకులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన 6 డీఏలను, గత మూడేళ్లుగా ఆలస్యం చేస్తున్న పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇంకా ఆలస్యం చేస్తే తపస్ ఆధ్వర్యంలో ఉద్యోగ,ఉపాధ్యాయులు మరో పోరాటానికి సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సీపీఎస్,కేజీబీవీ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో వేములపల్లి మండల అధ్యక్షుడు బంటు జనార్ధన్,ప్రధాన కార్యదర్శి నామిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,సంఘ సభ్యులు నక్క నాగరాజు,ధూపాటి రాజశేఖర్,నాగమణి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియూ-టిఎస్80 వసంతాల వేడుకలు

**ప్రజాపక్షం/త్రిపురారం :** చెన్నాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియూటిఎస్) 80 వసంతాల వేడుకలనుమండల అధ్యక్షుడు కడారు శీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం ఎస్‌టియూటిఎస్ కృషి చేస్తుందని,భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులందరినీ ఏకం చేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఇ.సత్యనారాయణ, సైదులు, దశరథ్ నాయక్, నరేందర్, స్వామి, లక్ష్మి, లలిత, విజయలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పట్టుదలతో చదివి జయంత్ ఎంబిబిఎస్ సీటు



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట గ్రామానికి చెందిన మోటె జయంత్ కష్టపడి చదివి నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. వెనుకబడిన కురుమ సామాజిక వర్గానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చిన జయంత్ వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జయంత్ తండ్రి మోటె వెంకన్న డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబ పోషణతో పాటు వ్యవసాయం చేస్తున్నారు. తల్లి సుజాత కుమారుడి చదువుకు ప్రోత్సా హం అందిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తించారు. తల్లిదండ్రుల కష్టాన్ని, ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకున్న జయంత్ పట్టుదలతో చదివి ఎంబీబీఎస్లో సీటు సాధించారు. ఆర్థికంగా సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ చదువుపై దృష్టి సారించి వైద్య విద్యలో ప్రవేశం పొందడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. జయంత్ భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి పేద,సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. జయంత్ విజయంతో తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# చికిత్స కోసం రూ.14 లక్షల సాయం



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక నందికొండ బీసీ గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆవుల నరేందర్ ఈనెల 17న హాస్టల్ రెండో అంతస్తు నుంచి దూకిన ఘటన తెలిసిందే.ప్రస్తుతం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరేందర్ ఆరోగ్యం నిలకడగా ఉందని,క్రమంగా కోలుకుంటున్నాడని పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు.గొర్రెలు కాస్తూ చదువుకు దూరంగా ఉన్న నరేందర్‌కు ఆశా వర్కర్ చొరవతో గురుకుల సెక్రటరీ సైదులు ప్రత్యేక చొరవ తీసుకుని 6వ తరగతిలో సీటు కల్పించారని గుర్తు చేశారు. ప్రమాదం తర్వాత మెరుగైన వైద్యం కోసం యశోద ఆసుపత్రికి తరలించగా న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందన్నారు.ప్రస్తుతం చేతుల్లో స్వల్ప కదలికలు కనిపిస్తున్నాయని,ఒకటి రెండు రోజుల్లో కళ్లు తెరిచే అవకాశం ఉందని వైద్యులు తెలిపారని పేర్కొన్నారు.విద్యార్థి వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి రూ.11 లక్షల ఎల్‌ఓసీతో పాటు పాఠశాల తరఫున రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**గతంలో ఏ విద్యార్థికి ఆపద జరగలేదు: ప్రిన్సిపాల్**

గతంలో పాఠశాలలో ఏ విద్యార్థికి ఎలాంటి ఆపద జరగలేదని ప్రిన్సిపాల్ రవికుమార్ స్పష్టం చేశారు. జడ సాత్విక్ అనే విద్యార్థి అడ్వాన్స్‌డ్ స్టేజ్ లుకేమియాతో మృతి చెందాడని,ఆ ఘటనకు ప్రస్తుత ఘటనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.అలాగే ప్రస్తుతం జీవించి చదువుతున్న విద్యార్థి సాయి గణేష్ మృతి చెందినట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమన్నారు.విద్యార్థుల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన ప్రాంతాల్లో గ్రిల్స్ ఏర్పాటు,కౌన్సెలింగ్, నిఘా పెంచుతున్నామన్నారు.

# 23న వినాయక నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వినాయక నిమజ్జనోత్సవానికి నల్లగొండ నగర గణేష్ ఉత్సవ సమితి తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధ్యక్షుడు కర్నాటి యాదగిరి,ప్రధాన కార్యదర్శి కట్టా సూర్య సంపత్ తెలిపారు.శనివారం పట్టణంలోని ఉత్సవ సమితి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో 900కి పైగా విగ్రహాలు ఏర్పాటు చేశామని,అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేశామన్నారు.ఈ నెల 23న జరిగే గణేష్ నిమజ్జనోత్సవం కోసం నల్లగొండ బైపాస్‌లోని వల్లభరావు చెరువు, హాలియా వద్ద ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 9 అడుగుల లోపు విగ్రహాలను వల్లభరావు చెరువులో,10 అడుగులు,ఆపై ఎత్తు ఉన్న విగ్రహాలను సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కోశాధికారి ఓరుగంటి వంశీ, ఉపాధ్యక్షులు రాయల కృష్ణయ్య, కార్యదర్శులు ఉంద్యాల ప్రకాష్ రెడ్డి, బజరంగ్ దళ్ నరసింహ, తేలు అన్నరవి, పొట్టిపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మల్లారెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.వట్టికోటి రాములు సహకారంతో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ ఈ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో పొలగోని శ్రీకాంత్ గౌడ్,బోల్గం శేఖర్, పొలగోని ముత్యాలు,కలగోని జగన్,పంగ లింగస్వామి,చరణ్ గౌడ్, శ్రీను సార్,రాజు సార్,విద్యార్థులు పాల్గొన్నారు.



## గణేష్ శోభాయాత్ర

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఐదో రోజు గణనాథుడి శోభాయాత్రను పట్టణంలోని ఎల్పిటీ మార్కెట్ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు,కుంకుమార్చనలు,హారతులు నిర్వహించిన అనంతరం గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి శోభాయాత్రగా తీసుకెళ్లారు.శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు.





## పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం బోగారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమన్నారు. పిల్లల చదువు, క్రమశిక్షణపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు పాఠశాలలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు చూపించి, పిల్లలచదువుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పబ్బు జ్యోతి, అంగన్వాడి టీచర్ బత్తుల వసంత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎల్ కంపెనీ సహాయం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని గోపాలపురం గ్రామం ప్రాథమికపాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు స్టేషణరి సామగ్రిని అందచేశారు. విద్యార్థులకు వారానికి 3 కోడి గుడ్లును ప్రభుత్వం అందిస్తున్న సందర్భంగా నేటి నుండి ప్రతీ రోజు ఒక్క కోడి గుడ్డు అందించాలని ఐఎల్ ఫార్మ కంపెనీ వారిని కోరగా,వారు స్పందించి ప్రతి రోజు ఒక్క విద్యార్థికి ఒక్క కోడిగుడ్డు, అరటి పండు, 125 గ్రాముల బాదం మిల్క్ అందించేందుకు ఒప్పుకున్నారని, అదే విధంగా స్కూల్‌కి ఫ్రిజ్ ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు, ఐఎల్ కంపెనీ యాజమాన్యానికి గ్రామం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండబోయిన శ్రీశేలం, వార్డు సభ్యులు కూర కనకయ్య, తిపరబోయిన సంతోష, ప్రధానోపాధ్యాయులు వేణు, అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మె విరమించం

### మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైస్ మిల్లర్లు, మిల్లు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలపై స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఈనెల 21 నుండి రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. మిల్లర్ల సమస్యల తీవ్రతను వివరిస్తూ ముఖ్యమంత్రికి, పౌరసరఫరాల శాఖ మంత్రికి లేఖ ద్వారా విన్నవించినట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలు, గోదాములలో నిల్వ ఉన్న ధాన్యం రంగు మారడం వంటి సమస్యల వల్ల మిల్లర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంఆర్ ధాన్యాన్ని మిల్లులకు పంపిన సమయంలో తేమ, తాలు ఎక్కువగా ఉంటున్నా మిల్లింగ్ చేసి బియ్యాన్ని అందించామని, అయినా అధికారులు వెరిఫికేషన్ పేరుతో దాడులు చేసి కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. మంత్రివర్గ ఉపసంఘంతో జరిపిన చర్చల్లో ఎలాంటి పరిష్కారం లభించకపోవడం వల్లే నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినట్లు చెప్పారు.

# ఘనంగా పోషక ఆహార వారోత్సవాలు








**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషక ఆహార వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీతశ్రీనివాసులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీతశ్రీనివాసులు మాట్లాడుతూ చిన్నారులు , గర్భిణీలు, బాలింతలకు పౌష్టికరమైన ఆహారం ఎంతో అవసరమన్నారు. పోషకాహారం ద్వార ఆరోగ్యకరమైన జీవనానికి దోహదడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహామద్ మహబూబ్, పంచాయితీ కార్యదర్శి ఏరుకొండ కోటి, ఏఎన్ఎం , ఆంగన్వాడీ టీచర్లు సుంకరి పార్వతమ్మ , మేడిపల్లి భాగ్యమ్మ, మందడి సుహాసిని , గర్భిణీలు , చిన్నపిల్లల తల్లులు , చిన్నారులు పాల్గొన్నారు.

మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకం: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశోద

**ప్రజాపక్షం/మర్రిగూడ:** పిల్లల పెరుగుదల,ఆరోగ్యకర భవిష్యత్తుకు మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ యశోద అన్నారు.మండలంలోని అజిలాపురం గ్రామ అంగన్వాడీ కేందగ్రంలో శనివారం పోషణ్ మాస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్ల వరకు ఉన్న కాలమే మొదటి వెయ్యి రోజులని,ఈ సమయంలోనే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పునాది పడుతుందని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేవతి,అంగన్వాడీ టీచర్లు శోభారాణి, జయమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ అమృత,ఏఎన్ఎం ఛాయా లక్ష్మి,ఫైవ్ మీనా,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట** : గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఏడబ్ల్యూఎస్ సూపర్వైజర్ సుజాత సూచించారు.పోషణ మాసం సందర్భంగా శనివారం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. రోజువారీ ఆహారంలో ఆకు కూరలు, పప్పులు,కూరగాయలు,పండ్లు, గుడ్లు,చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా తల్లితో పాటు గర్భంలోని శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ చిప్పలపల్లి సౌజన్య,నాగటి మంగమ్మ,ఆయా వార్డ్ మెంబర్స్ కట్ట తనుశ్రీ,నోముల ఉమాదేవి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని న్యూ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆ కాలనీ వాసులు,వెంకటరమణ జువెలరీ అధినేత లకుమారపు శ్రీనివాస్, సునీత దంపతులు,వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని,భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్న శ్రీనివాస్ దంపతులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్లు రావిరాల వెంకటేశ్వర్లు,రావుల శ్రీనివాస్ రెడ్డి,బండారు ప్రసాద్,శ్రీధర్ రెడ్డి,సూది రెడ్డి లింగారెడ్డి,సురిగి కృష్ణయ్య నాగులపల్లి శ్యాంసుందర్,శ్రీపాద కృష్ణమాచారి,రామచంద్రయ్య,నల్పరాజు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.







ప్రజాపక్షం/నాంపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద శుక్రవారం మహిళలు ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు.అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం కుంకుమార్చన చేశారు.ఈ కార్యక్రమంలో బీరదోజు యాదమ్మ,అల్లంపల్లి రాధిక,భారతమ్మ,సుమతమ్మ,రమాదేవి,భాగ్యలక్ష్మి,ఇందిర,అశ్విని, తదితర మహిళలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో సంజీవయ్య కాలనీ మరియు ఇశ్రాయేపల్లి కుంట కాలనీలో శనివారం హనుమాన్ యూత్ మరియు బాబు జగజీవన్ రామ్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీతా పింగళి రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నెల్లుట్ల చంద్రవాస్, వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, మంగా అశోక్, పాశం కవిత మైపాల్, పొట్ట బాలరాజ్, పొట్ట నవీన్, పొట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం

**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్(ఐజెయూ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలనే డిమాండ్‌తో చేపట్టిన రెండు రోజుల రిలే నిరాహార దీక్షకు నాగార్జునసాగర్,నందికొండ జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు.శనివారం నల్లగొండలో కొనసాగుతున్న నిరాహార దీక్ష శిబిరాన్ని నాగార్జునసాగర్ ప్రెస్ క్లబ్ సభ్యులు సందర్శించి దీక్షలో ఉన్న జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్‌రెడ్డి,నాగార్జునసాగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పి.నర్సింహ,ప్రధాన కార్యదర్శులు టి.కె.ప్రకాష్,ఎం.డి.అబ్రార్ మొహినుద్దీన్ పాల్గొన్నారు.

## మహిళా శక్తి భవనానికి స్థల పరిశీలన



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని కొట్టాల గ్రామంలో మహిళా సమాఖ్య భవన ఏర్పాటుకు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు శనివారం స్థల పరిశీలన చేశారు.పరిశీలించిన స్థలాన్ని గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్యకు అప్పగించి,మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని పీఆర్ ఏఈ,సంబంధిత అధికారులకు తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంఘాల సాధికారతకు ఈ భవనం ఉపయోగపడుతుందని, త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.

## బహుమతులు ప్రదానం




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2025/2026 పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 1989/99 బ్యాచ్ ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు శనివారం ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు భువనగిరి దయానంద్ భోగ భానుమతి తడ్క విష్ణు జెల్ల గోవర్ధన్ భారత భాస్కర్ లక్ష్మీ నారాయణ, లక్ష్మణ్ ,భారత లవకుమార్ చెర్కు రాములు పొట్టబత్తిని అమరేందర్ రుద్ర రాములు రవ్వ లక్ష్మయ్య జి. అల్వాల్ రెడ్డి పి. బాలనర్సింహ్మా పాల్గొన్నారు.